నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, ఫిబ్రవరి 19: నగరంలోని 11కేవీ శ్రీరాంనగర్ ఫీడర్‌లో కొత్త డీటీఆర్, లైన్ పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరాంనగర్, కొత్త యస్వాడ, ఆదిత్య నగర్, యూనివర్శిటీ, విద్యానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నూతన ఎంవీఐగా వేణు

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి19: హుజూరాబాద్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా కంచె వేణును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది, ఏజెంట్లు పుష్పగుచ్ఛం ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపారు.

వాహనాల పార్కింగ్‌కు వేలం

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 19: హుజూరాబాద్ కోర్టు సముదాయంలో వాహనాల పార్కింగ్ కోసం మార్చి 1న వేలం నిర్వహించనున్నట్లు కోర్టు అధికారులు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు.

తహసీల్దార్‌కు వినతి

రామడుగు (చొప్పదండి), ఫిబ్రవరి 19: వెలిచాలలో బీసీ వర్గానికి చెందిన సాదుశెట్టి కులస్తులు కొందరు అక్రమంగా పొందిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని అదే గ్రామానికి చెందిన పలువురు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్స్ ధర రూ.200/-
ఒక్క లైన్ పెరిగితే రూ.50/- పెరుగుతుంది
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పోరాటయోధుడు శివాజీ

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్/ టౌన్, ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ గొప్ప పోరాట యోధుడని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కొనియాడారు. సోమవారం శివాజీ జయంతి సందర్భంగా పురపాలక సంఘం పరిధిలోని భూసారపువాడలో ఆర్య క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చరిత్రను ముందు తరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. దాదాపు వెయ్యిమందికి అన్నదానం నిర్వహించారు. అలాగే బోర్నపల్లి అహల్యనగర్‌లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే హాజరై, ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు పట్టణంలో ఆరె క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ ప్రతాప మంజుల, నాయకులు వర్ధినేని రవీందర్‌రావు, కన్నూరు సత్యనారాయణరావు, పోతరవేణి అనిల్‌యాదవ్, ఆరె క్షత్రీయ సంఘం నాయకులు వజ్జేపల్లి వెంకటేశ్వర్లు, అంగిరక సంపత్‌రావు, ఏ రాజేంద్రప్రసాద్, వజ్జేపల్లి మొగిలి, కౌడగాని రాజన్న, కనకయ్య, కౌడగాని చిన్న రాజన్న, కిషన్, సమ్మయ్య, శరత్‌బాబు, రాజు, శ్రీను, నందయ్య, సాంబయ్య, తిరుపతి, దిలీప్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ పట్టణంలోని భూసారపువాడలో శివాజీ విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

పూజలు చేస్తున్న మంత్రి పొన్నం, కుటుంబసభ్యులు, సింహ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

వైభవంగా బ్రహ్మోత్సవాలు

- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి సప్తమవార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవ నిర్వహించారు. ఈ క్రమంలో గోవింద నామస్మరణ మధ్య ఆలయం మార్మోగింది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయంలో నిద్రించి, సోమవారం ఉదయం జరిగిన సుప్రభాత, అన్నకూటోత్సవంలో కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం, యాగశాలలో సుదర్శన హోమంలో మంత్రి సతీమణి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఉదయం స్వామివారు సింహ వాహనంపై, సాయంత్రం హనుమత్ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ కనువిందు చేశారు. రాత్రి ఉత్సవమూర్తుల ముందు సహస్ర దీపాలంకరణ సేవ నేత్రపర్వంగా కొనసాగింది. కార్యక్రమాల్లో ఈవో పుడుతల వెంకన్న, వ్యవస్థాపక వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, నాయకులు అంజన్‌కుమార్, పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహన సేవలో పాల్గొన్న భక్తులు

సీఎంఓఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, ఫిబ్రవరి 19: ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ 2023కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అల్ప సంఖ్యాక వర్గాల జిల్లా సంక్షేమాధికారి పవన్‌కుమార్ తెలిపారు. నేటి నుంచి మార్చి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ చదివేందుకు వెళ్తే విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడానికి అర్హులని వెల్లడించారు. 1 ఆగస్టు 2023 నుంచి 31 డిసెంబర్ 2023 మధ్య కాలంలో విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విమానచార్జీ రూ.60వేలతో పాటు గరిష్ఠంగా రూ.20లక్షల ఉపకారవేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఐదు లక్షల ఆదాయ పరిమితి మించని కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆధారాలతో కూడిన దరఖాస్తులు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కలెక్టరేట్ మొదటి అంతస్తులో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కరీంనగర్ కార్యాలయంలో అందజేయాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం www. telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రకటనలో తెలిపారు.

గతంలో ఉపాధి కోల్పోయిన వారికే ప్రాధాన్యం

- నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, ఫిబ్రవరి 19: కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన దవాఖాన ప్రహరీని ఆనుకొని నిర్మించిన షెట్టర్లను గతంలో అక్కడ ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులకే ప్రాధాన్యమిచ్చి కేటాయిస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. సోమవారం భగత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేయర్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల కోసం 126 షెట్టర్లను నిర్మించామన్నారు. ఇంతకుముందు ఇక్కడ వ్యాపారం చేసిన వారు ఎంత మంది ఉన్నారో పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజమైన అర్హులకు అన్యాయం జరుగకుండా చూస్తామని వారికి భరోసా నిచ్చారు.

మేయర్‌కు వినతిపత్రం అందిస్తున్న స్మాల్ ట్రేడర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజావాణి సమస్యలకు పరిష్కారం చూపాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 19: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి వచ్చే వివిధ రకాల సమస్యలకు, అధికారులు సత్వరమే పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలను పెండింగ్‌లో ఉంచొద్దని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని, ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. మొత్తం 186 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఆమె, సంబంధిత అధికారులకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా సివిల్ హాస్పిటల్ వెనుక ప్రహరీని ఆనుకుని ప్రత్యేకంగా నిర్మించిన షెడ్లను తమకు అప్పగించలేదని, వాటిని వెంటనే తమకు కేటాయించాలని తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ ప్రతినిధులు 60 మంది కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను పిలిచి సమస్యను పరిష్కరించాలంటూ ఆదేశించారు. దిగువ మానేరు రిజర్వాయర్ నిర్మాణంతో కరీంనగర్ సమీపంలో ఉండే సంగెం గ్రామం ఎల్ ఎండీలో మునిగిపోగా, తమకు కోర్టు తీర్పుకనుగుణంగా పరిహారం చెల్లించాలని ముంపు బాధితులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రేరణ తరగతులు

చొప్పదండి, ఫిబ్రవరి19: మండలకేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ పృథ్వీరెడ్డి (ఎండీ, సైకాలజిస్ట్), పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించారు. ఆత్మవిశ్వాసంతో వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఎన్‌సీడీడీపీసీ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, రాహుల్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు సునీత, లావణ్య పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతి

గన్నేరువరం, ఫిబ్రవరి19: కరీంనగర్ నుంచి గన్నేరువరం మండల కేంద్రానికి మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సోమవారం మానేర్ బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. లోయర్ మానేర్ డ్యాం నిర్మాణానికి ముందు గన్నేరువరం నుంచి జిల్లా కేంద్రానికి కేవలం తొమ్మిది కిలో మీటర్ల దూరం మాత్రమే ఉండేదని, డ్యాం నిర్మాణం తర్వాత 45 కిలో మీటర్లకు పెరుగడంతో రాకపోకలకు మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మానేరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు సంపత్ ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి గుండా వెంకటేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

చలో సెక్రటేరియట్ విరమణ

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 19: ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన 'చలో సెక్రటేరియట్'ను విరమించుకున్నట్లు ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తిరునగరి వెంకటాద్రిస్వామి తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ఆహ్వానం మేరకు హైదరాబాద్‌లో సోమవారం రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ ఇతర ఉన్నతాధికారులతో జరిగిన చర్చల్లో పెండింగ్ జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

వీణవంక, ఫిబ్రవరి 19: ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవనం సాధ్యమని, గ్రామాల్లో సమష్టి భాగస్వామ్యంతో ఆలయాలను నిర్మించుకోవడం హర్షణీయమని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. చల్లూరు గ్రామంలో శ్రీ గణపతి, పార్వతీ సమేత శ్రీ మహాలింగేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు సోమవారం సతీసమేతంగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందని గుర్తు చేశారు. అంతకు ముందు ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బస్టాండ్ కూడలిలో గల శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. కాగా విగ్రహ ప్రతిష్ఠాపనకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఎంపీపీ రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ వనమాల-సాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు బాలకిషన్‌రావు, మాజీ సర్పంచులు జ్యోతి-రమేశ్, నర్సయ్య, ముత్తయ్య, ఎంపీటీసీ సవిత-మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్, విశ్వకర్మ యూత్ ప్రెసిడెంట్ నరసింహాచారి, నాయకులు నారాయణరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, నరసింహరాజు, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

గంగాధర, ఫిబ్రవరి 19 : గంగాధర మండలం గట్టుభూత్కూర్‌లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి పాల్గొన్నారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు విజేందర్‌రెడ్డి,దామోదర్, సురేందర్, నాయకుడు నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వీణవంక: చల్లూరులో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

రైతులకు అవగాహన సదస్సు

కొత్తపల్లి/చొప్పదండి, ఫిబ్రవరి 19: వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన నాగులమల్యాలలో సోమవారం నేల ఆరోగ్యంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సుమారు 300 మంది రైతులకు భూసార పత్రాలను అందించారు. నేల ఆరోగ్యం, ప్రాముఖ్యాన్ని వివరించారు. భూసారాన్ని పెంపొందించేందుకు పంట మార్పిడి, పలు యజమాన్య పద్ధతులు, పచ్చిరొట్టి ఎరువుల వాడకాన్ని వివరించారు. అనంతరం రైతుల పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో ఏడీఏ అంజని, శాస్త్రవేత్తలు ఉషారాణి, మధుకర్‌రావు, మదన్‌మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు. కాగా చొప్పదండి మండలం చిట్యాలపల్లిలో రైతులకు వరిపంట సాగుపై వ్యవసాయాధికారి వంశీ అవగాహన కల్పించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేశ్

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 19: భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నగరానికి చెందిన పప్పుల సురేశ్ నియమితులయ్యారు. రామగుండంలో జరిగిన బీఎంఎస్ నాలుగో త్రైవార్షిక రాష్ట్ర మహాసభలో పప్పుల సురేశ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రకటించారు. సురేశ్ నియామకంపై బీఎంఎస్ జిల్లా నాయకులు శ్రవణ్, శ్రీనివాస్, కార్మిక వర్గం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 19: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి వేదిక జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. 2022-23-24 విద్యా సంవత్సరాలకు సంబంధించి రూ.వందకోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సంక్షేమ శాఖల దృష్టికి తీసుకెళ్లి బకాయిలు విడుదల చేసేలా చర్యలు తీసుకునేందుకు ఆయా సంక్షేమ శాఖల కమిషనర్లను కోరాలంటూ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

హుండీ బహూకరణ

శంకరపట్నం, ఫిబ్రవరి 19: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయానికి సోమవారం హుజూరాబాద్‌కు చెందిన శ్రీనివాస్‌రావు దేశ్‌ముఖ్-పద్మజ దంపతులు హుండీ బహూకరించారు. కార్యక్రమంలో ఆయల కమిటీ డైరెక్టర్లు కేశవేణి ఐలయ్య, ఎడ్ల తిరుపతి, అర్చకులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణచౌక్, ఫిబ్రవరి19: అఖిల భారత యాదవ మహాసభ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగారాపు సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు బుచ్చన్నయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రాజకుమార్, యాదవులు పాల్గొన్నారు.

THE KARIMNAGAR DIST.CO-OP.CENTRAL BANK LTD,KARIMNAGAR
ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ కరీంనగర్
RBI LICENCE NO: RPCD(H) Coop/6/05.08.03/2011-12, Dt: 28-11-2011 (పరిమిత బాధ్యత సంస్థ)
email:kardccb@gmail.com, Our Website:www.karimnagardccb.org, Fax 0878-2262192

సర్వసభ్య సమావేశము నోటీసు

ది.కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ కరీంనగర్ యొక్క సర్వసభ్య సమావేశము తేది:20.02.2024, మంగళవారము రోజున ఉ॥11.45 గం॥లకు **"కేంద్ర కార్యాలయము కరీంనగర్"** నందు శ్రీయుత గౌ॥ శ్రీ కొండూరు రవీందర్‌రావు, బ్యాంకు అధ్యక్షుల గారి అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. కావున కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు యొక్క గౌరవ సభ్యులందరు సదరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరనైనది.

కరీంనగర్ 17-02-2024
సం/- యన్. సత్యనారాయణ రావు
ముఖ్యకార్యనిర్వహణాధికారి

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

సైదాపూర్/ వీణవంక/ మానకొండూర్ రూరల్/ శంకరపట్నం/కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి19: సైదాపూర్ మండలం ఆరెపల్లి, గెర్రెపల్లి, వెంకటేశ్వర్లపల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు ఆవునూరి పాపయ్య, రాయిశెట్టి చంద్రయ్య, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాల వేసి, గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. సంఘం గ్రామాధ్యక్షుడు లోకట వీరన్న, మాజీ సర్పంచ్ లకోట రాజవీరు, నాయకులు మోర్తాల బాపురావు, యువజన నాయకులు మోర్తాల రఘువరన్, రాజు, అజయ్, రవి, కార్తీక్, లింగారావు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం లింగాపూర్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు రాపాక ప్రవీణ్, పచ్చునూర్‌లో ఆరెపల్లి క్రాంతి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రావుల శంకరాచారి, మియాపూరం లక్ష్మణాచారి, కత్తి ప్రభాకర్ గౌడ్, కంది రాజి రెడ్డి, అడప రవి, మాదాసు కుమార్, బీరం రమేశ్, మడ్డి వీరేశం, పోచంపల్లి శ్రీనివాస్, చిలగాని ఆంజనేయులు, ఎల్కపల్లి ఫౌల్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పూసాల మల్లయ్య, కూరాకుల లక్ష్మయ్య, పిట్టల నర్సయ్య, గొర్రె రాజయ్య తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలం ఎరడపల్లిలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం తాడికల్ నుంచి మండల కేంద్రం వరకు యువకులు బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు గుడిపాటి సమ్మిరెడ్డి, బజరంగ్‌దళ్ సభ్యులు వెంకటేశం, నర్సయ్య, శ్రీనివాస్, వెంకటేశం, సాయి, అనిల్, రవి, అజయ్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ మండలంలోని దుర్శేడ్‌లోని ఎస్సీకాలనీలోని శివాజీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ఉపసర్పంచ్ సంపత్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి, గాజుల అంజయ్య, దాది సుధాకర్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దుర్శేడ్‌లోని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 19: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం ఎలాంటి తప్పిదాలకు ఆస్కారమివ్వద్దని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. సోమవారం జిల్లాల కలెక్టర్లతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు జాబితా వివరాలతో పాటు పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఇతర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. యువత ఓటరు జాబితాను మరోసారి పరిశీలించి తమ ఓట్లు తనిఖీ చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితాపై ఎలాంటి అనుమానాలున్నా అధికారులు సమావేశం నిర్వహించి నివృత్తి చేయాలన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా క్రీడాధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కమనీయం.. వేణుగోపాలస్వామి కల్యాణం

జమ్మికుంట, ఫిబ్రవరి19: పట్టణంలోని గీతా మందిర్‌లో 35వ(పంచాత్రిదశి) వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ అర్చకుడు సంతోష్‌కుమార్ వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీరుక్మిణీ-సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మధ్యాహ్నం మహాన్నదానం చేశారు. సాయంత్రం విష్ణు సహస్రనామస్తోత్ర పారాయణం, భజనలు చేశారు. ఇక్కడ ఆలయ కమిటీ ప్రతినిధులు పురం వైకుంఠం, శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, విశ్వనాథం పాల్గొన్నారు.

సమ్మక్క జాతరలో పటిష్ట నిఘా

శంకరపట్నం/హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 19: సమ్మక్క, సారలమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తామని హుజూరాబాద్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్‌జీ తెలిపారు. సోమవారం కేశవపట్నం, హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద సమ్మక్క, సారలమ్మ జాతర గద్దెలను ఆయన సందర్శించ